# నేను రారాజు బిడ్డను

యేసు క్రీస్తును బట్టియు మరియు ఆయన నా ప్రభువును రక్షకుడును అయినందునను:

నేను రాజుల రాజును ప్రభువుల ప్రభువునయిన వాని బిడ్డనై యుండి, క్రీస్తుతో కూడా పరమునందు కూర్చుండబెట్టబడి యున్నాను. నేను పరలోక పౌరసత్వం కలిగి దేవుని గృహములో ఒకరిగా ఏర్పరచబడి, అంగీకరించబడి, చేర్చబడ్డాను. (ప్రకటన 1:8, యోహాను 1:12, ఎఫెసీ 2:6, 1 పేతురు 2:9, యోహాను 14:1-6, ఎఫెసీ. 2:19).

ఎటువంటి షరతులు లేకుండా దేవుని చేత అంగీకరించబడ్డాను. (రోమ 5:6-8, 1 యోహాను 4:10)

యేసు యొక్క రక్తముచేత కొనబడిన దేవుని సంబంధిని. నిశ్చయముగా రాబోవుచున్న దేవుని ఉగ్రత నుండి రక్షించ బడి నిత్యజీవాన్ని కలిగియున్నాను. (1 పేతురు 2:9, 1 కొరింథీయులకు. 6:19, 1 యోహాను 5:11-13, యోహాను సువార్త 3:16, రోమ 5:9, ఎఫెసీ. 1:13-14)

నేను క్రైస్తవుడను. నేను చేసే వాటిలో మాత్రమే ఇతరులనుండి ప్రత్యేకముగా లేను. నా గుర్తింపు మారింది. నా స్వభావం మారింది. అన్నియు నూతన పరచబడినవి. (1 పేతురు 4:16, 2 కొరింథీయులకు 5:17 , గలతీ 2:20)

నేను దేవుని ఆత్మ నివసించే నివాసమును. ఎప్పుడైనా దేనికైనా ఆయనను చేరుకొనగలిగే అవకాశం నాకుంది. (ఎఫెసీ 2:22, 1 కొరింథీయులకు 6:19, ఎఫెసీ. 2:18, ఫిలిప్పీ 4:6-7)

నేను దేవుని చేతి నిర్మాణమును. నేను ఆయన ద్వారా ఆయన కొరకును సృష్టించ బడ్డాను కాబట్టి నేను ఎవరినైన్నానో నేనేమీ చేస్తున్నానో అన్నీ పరిగణలోనికి వస్తాయి. (కీర్తన 139, ఎఫెసీ 2:10, కొలోసి 1:16, గలతీ 6:7-9)

నేను ఆత్మీయంగా సజీవుడను. నేను మరణ భయమునుండి విడిపింపబడి సంపూర్ణముగా అనుభవించు నట్లుగా జీవమును పొందుకున్నాను. (రోమ 6:8-11, హెబ్రీ 2:14-15, యోహాను 10:10)

నేను సంపూర్ణముగా క్షమాపణ పొందుకున్నాను. (1 యోహాను 1:9, కీర్తన 103:8-13)

నేను చీకటి సామ్రాజ్యమునుండి విడుదల పొంది వెలుగు రాజ్యమునకు అనగా కుమారుని రాజ్యమునకు తీసుకొనిరాబడ్డాను. (కొలోసి 1:13)

నేను పాప శిక్షనుండి మరియు పాప శక్తినుండి విమోచింపబడ్డాను. (రోమ 6:16-23, గలతీ 5:1)

నేను సాతానుకు శత్రువునైయుండి దురాత్మ శక్తులతో పోరాటము చేస్తున్నాను. ఆయనను లోకములో ఉన్నవానికంటే నాలో ఉన్నవాడు గొప్పవాడు. (1 పేతురు 5:8, ఎఫెసీ 6:12, 1 యోహాను 4:4)

దేవుడు నా పక్షమున ఉండగా నా ఎదురుగా ఎవరున్నా ఏదున్నా భయము లేదు. ఎందుకంటే క్రీస్తు ప్రేమనుండి నన్ను ఎడబాపేది ఏదియు లేదు – అది బాధయినా, శ్రమైనా, వేదనైనా, సమస్యయినా, నష్టమైనా, హింసైనా, ఉపద్రవమైనా, తెగులైనా, ఎడబాటయినా, వ్యసనమయినా, దూషణయినా, కోరికలైనా, అహారమైనా, కామమైనా, బంధాలైనా, జీవమైనా, మరణమైనా, దూతలైనా దురాత్మలైనా, గతమైనా, ఉన్నదియైనా, రాబోవునదైనా. (రోమ 8:31, ఎఫెసీ 1:18-23, రోమ 8:35-39)

యే శక్తికాని, మనిషి గాని, సృష్టిలోనిది ఏదైనా గాని, ఆఖరుకు సాతానే గాని, నన్ను జయించలేరు. (కొలోసి 2:15)

నేను యేసుయొక్కయు దేవుని యొక్కయు హస్తములలో ఉన్నాను గనుక ఎవరును నన్ను ఆయన చేతినుండి అపహరింపరు. (యోహాను సువార్త 10:27-28)

దేవుడు నాతో ఉన్నాడు గనుక యే ఆపదకు భయపడను. విడువను ఎడబాయనని ఆయన వాగ్దానం చేశాడు. (కీర్తన 23:4, 2 తిమోతి 1:7, హెబ్రీ 13:5)

నేను ఆకాశమునకు ఎక్కినా, అగాధ లోయలోనికి దిగినా, భూదిగంతములకు వెళ్ళినా ఎక్కడికి వెళ్ళినా ఆయన సన్నిధి నాతో ఉంటుంది. (కీర్తన 139:7, మత్తయి 28: 19-20)

నేను రారాజు బిడ్డను. ఈరోజునుండి అలా బ్రతుకుతాను.